మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి పరామర్శ

గజ్వేల్‌అర్బన్, ఫిబ్రవరి 6: గజ్వేల్ పట్టణంలోని 1వ వార్డుకు చెందిన వెంకటేశ్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న లింగంగారి వెంకటేశ్‌గౌడ్ మంగళవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయనవెంట నాయకులు హన్మంతరెడ్డి, గణేశ్‌గౌడ్, రాజాగౌడ్ ఉన్నారు.

కేసీఆర్‌ను విమర్శించే నైతికహక్కు రేవంత్‌రెడ్డికి లేదు

దుబ్బాక, ఫిబ్రవరి 6: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విమర్శించే నైతికహక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి మండిపడ్డారు. దుబ్బాక మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎంగా ఉన్నత పదవిలో కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగానికి సిద్ధమైన కేసీఆర్‌ను విమర్శించే నైతికహక్కు రేవంత్‌కు లేదని ఆరోపించారు. కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

కొండపాక, ఫిబ్రవరి 6: కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కొండపాక బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ డిమాండ్ చేశాడు. మంగళవారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత, పదేండ్ల పాలనలో రాష్ట్రానికి సేవలందించిన కేసీఆర్‌పై అసభ్య పదజాలంతో దూషించడం రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు.

పిల్లల్లో నులిపురుగులను నిర్మూలిద్దాం

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ఫిబ్రవరి 6 : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఈ నెల 12న నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలనపై జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19న మాపప్‌డే నిర్వహిస్తున్నామన్నారు. 1-2 సంవత్సరాల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్ర, 2-3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడిచేసి అందించాలని, 3-19 సంవత్సరాల పిల్లలకి ఒక టాబ్లెట్ చప్పరించేలా ఇవ్వాలన్నారు. వైద్య, విద్యాధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డీఆర్‌డీవో జయదేవ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ విజయరాణి, డాక్టర్ రజిని, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, డబ్ల్యూసీడీ రామ్‌గోపాల్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వీరభద్రయ్య, డెమో సత్యనారాయణ పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మిరుదొడ్డి, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన దేశ వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని సఫాయి కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 6: భువనగిరిలో దళిత విద్యార్థినుల ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని దళిత జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. భవ్య, వైష్ణవి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి దోషులకు కఠినంగా శిక్షించాలన్నారు. దళిత బిడ్డలపై వేధింపులను తక్షణమే అరికట్టాలని, ఆ రెండు కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున సహాయం అందించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL COURT JUNIOR CIVIL JUDGE AT GAJWEL
O.S.No. 190 OF 2018

Between:
Paleti Lalitha & others ....Plaintiffs
And
Late.Kayatha Rajamma & others .... Defendants

To
1. **Kayathamallesham @ Mallesh** S/o Late.K.Rajamma W/o Late.Kayatha @ YeeraLachaiah, Aged about 63 years, Occ.Agriculture, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
2. **KayathaNarsimlu** S/o Late.K.Rajamma W/o Late.Kayatha @ YeeraLachaiah, Aged about 60 years, Occ.Agriculture, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
3. **Padma** D/o Late.K.Rajamma W/o Late.Kayatha @ YeeraLachaiah, Aged about 50 years, Occ.Housewife, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
4. **Anasuya** D/o Late.K.Rajamma W/o Late. Kayatha @ YeeraLachaiah, Aged about 48 years, Occ.Housewife, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
5. **Kayatha Uma Rani** W/o Late.Krishna Murthy, Aged about 45 years, Occ.housewife, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
6. **Kayatha Durga Prasad** S/o Late.K.Krishna Murthy, Aged about 26 years, Occ.Pvt Job, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336.
7. **Kayatha Sai Prasad** S/o Late.Krishna Murthy, Aged about 24 years, Occ.Pvt. Job, R/o. Anthagiripally Village, Wargal Mandal, Siddipet District-502 336

Defendants

Take notice that the above mentioned Plaintiff filed suit for partition and separate possession against you and therefore you are hereby directed by the Hon'ble Court to appear before the Court on **23.02.2024 at 10.30 A.M.** either in person or duly instructed by you through an advocate failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
Sd/- Raghavender Reddy,
B.Vinay Kumar, Advocates
Counsel for the Plaintiff
H.No.2-127,Aphb Colony, Medchal,
Medchal-Malkajgiri Dist,T.S-501401.

కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

విఠలాపూర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి

చిన్నకోడూరు, ఫిబ్రవరి 6: ఆలయాల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో జరుగుతున్న మహంకాళీ అమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ హయాంలోనే రంగనాయకసాగర్ ప్రాజెక్ట్ పూర్తి చేసి.. తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసినట్లు తెలిపారు. ఎటుచూసినా పచ్చని పంట పొలాలు నేడు ఉన్నాయని.. ఈ ప్రాంతంపైన అమ్మవారి దీవెనలు ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, ఎంపీటీసీ సునీత సాగర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరయ్య యాదవ్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరయ్య యాదవ్

దుబ్బాక, ఫిబ్రవరి 6: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం దుబ్బాక రేకులకుంట మల్లికార్జున ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో మల్లన్న, ఎల్లమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దొంగ హామీలు, మాయమాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ విషయంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో చర్చించినట్లు చెప్పారు. బీసీ నేతగా తనకు బీసీల సంపూర్ణ మద్దతు ఉందని తెలిపారు.

అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 6 : సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్‌తో కలిసి ఆయన ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలకు 'గ్రామపంచాయతీ అధికారుల శిక్షణ కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేకాధికారులుగా విధులు నిర్వర్తించే వారు జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అభివృద్ధిలో భాగంగా పారిశుధ్యం, నర్సరీ, తాగునీరు, విద్యుత్ దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఏడు నుంచి 14 రోజులపాటు చేయాల్సిన అంశాలపై సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి జయదేవ్‌ఆర్య, డీపీవో దేవకీదేవి, జడ్పీ సీఈవో రమేశ్, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసచారి పాల్గొన్నారు.

జిల్లాలో కేంద్ర ఉద్యోగుల పర్యటన

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 6: కేంద్ర ప్రభుత్వ సెక్టోరియల్ లెవల్-డి ఉద్యోగులు 15 మంది సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను ఉద్యోగుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి పర్యటన షెడ్యూల్‌ను వివరించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు.

మూలానక్షత్రం.. భక్తజన పునీతం

లక్ష పుష్పార్చన, కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

వర్గల్, ఫిబ్రవరి 6: వర్గల్ విద్యాధరిణి మంగళవారం మూలానక్షత్ర పూజలతో భక్త జనులను పునీతం చేసింది. ఉదయమే ఆలయంలో బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదపండితులు సరస్వతీ అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు, లక్ష పుష్పార్చన, కుంకుమార్చనలు, పుస్తక పూజలు, యాగశాలలో చండీహోమం అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సహస్రపారాయణంలో మహిళలు పాల్గొన్నారు. మూలానక్షత్రం అందులోనూ మంగళవారం శుభప్రదమని భావించిన భక్తులు అమ్మవారి సేవలో తరించారు. తీర్థప్రసాద వితరణ తర్వాత అన్నప్రసాదంలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పీఏసీఎస్‌ల ద్వారా ఎరువుల పంపిణీ

పీఏసీఎస్ కేంద్రంలో యూరియా పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 6: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు యాసంగి సీజన్ నుంచి యూరియా, ఇతర కాంపెక్స్ ఎరువులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ సెంటర్ ద్వారా పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి వసంతకుమార్‌లతో కలసి యూరియా సరఫరాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో సాగు చేస్తున్న పంటలకు మొత్తం 45వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటికే 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు చేపట్టామన్నారు. ఇంకా 27 వేల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. జిల్లాలోని మొత్తం 29 పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచడంతో పాటు ఎంఆర్పీ ధరలకే అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో ఖలీల్, సహకార సంఘం సిబ్బంది, రైతులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గజ్వేల్ అర్బన్, ఫిబ్రవరి 6: గజ్వేల్ డివిజన్‌లో వరిసాగు చేస్తున్న రైతులు సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని గజ్వేల్ ఏడీఏ బాబునాయక్ రైతులకు సూచనలు చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని క్యాసారం, దాచారం, బయ్యారం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంట పొలాలను ఏఈవోలు, రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ మొగి పురుగు ఉన్న పొలాల్లో 4జి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరాకు 6కిలోల చొప్పున చల్లుకోవాలని, లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ పొడి మందును 0.5 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి ఎకరాకు మొత్తం 200ల లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఈవోలు జ్యోతి, మాధవి, రైతులు పాల్గొన్నారు.

వరి పంట సస్యరక్షణపై సూచనలు చేస్తున్న ఏడీఏ బాబునాయక్

అర్హులకు ఇండ్ల పట్టాలివ్వాలి

బెజ్జంకి, ఫిబ్రవరి 6: మండలంలోని గూడెం గ్రామంలోని సర్వే నం.321లో గుర్తించిన స్థలంలో అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని గ్రామస్తులు కల్టెకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. తహసీల్దార్ శ్యాంకు సైతం వినతిపత్రం అందించారు. పేదలకు పట్టా లిచ్చి ఆదుకోవాలని కోరారు.

జక్కాపూర్ విద్యార్థుల ప్రతిభ

నారాయణరావుపేట, ఫిబ్రవరి 6: విద్యార్థులు శ్రమించే గుణాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని జక్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షౌకత్ అలీ అన్నారు. మంగళవారం జిల్లా స్థాయి గణిత, సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో విజేతలుగా నిలిచిన జశ్వంత్, సమీక్ష, గణేశ్, అభిషేక్, వైష్ణవి, హాన్సిక లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజ్వేల్ ట్రాఫిక్ సీఐగా మురళి

గజ్వేల్, ఫిబ్రవరి 6: గజ్వేల్ ట్రాఫిక్ సీఐగా మురళి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సీఐ తిరుపతి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ మురళి మర్యాదపూర్వకంగా సీపీ అనురాధను సిద్దిపేటలోని కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్ చలాన్లను కట్టుకునేందుకు రాయితీ అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మిరుదొడ్డి ఎస్సైగా రాజేశం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మంగళవారం మిరుదొడ్డి నూతన ఎస్ఐగా గడ్డం రాజేశం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సమస్యలుంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రలకు విఘాతం కల్గిస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 6 : ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున దాడులు చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాట, జూదం, గంజాయి విక్రయించే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పెండింగ్ చలాన్లను చెల్లించాలి

హుస్నాబాద్, ఫిబ్రవరి 6: హుస్నాబాద్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వాహనదారులు పెండింగ్ చలాన్లపై ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఏసీపీ సతీశ్ వాసాల కోరారు. మంగళవారం హుస్నాబాద్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈచలాన్ పెండింగ్‌లో ఉన్న వాహనదారులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. ఫిబ్రవరి 15 వరకు రాయితీ వర్తిస్తుందని, ద్విచక్ర వాహనదారులకు 80శాతం, ఆర్టీసీ బస్సులు, ఆటోలకు 90శాతం, నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60 శాతం రాయితీ ఉందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ చలాన్లు పడేలా చూసుకోవదన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ

అక్కన్నపేట, ఫిబ్రవరి 6: మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు రంగా, వ్యాయామ ఉపాధ్యాయుడు జంగపల్లి వెంకటనర్సయ్య తెలిపారు. ఈ నెల 8, 9వ తేదీల్లో హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే రెజ్లింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు కళ్యాణ్‌రామ్, నితిన్, సాయి కిరణ్, అక్షయ్, అక్షిత్, అంజనా, సౌమ్య, అక్షిత, రాకేశ్ పాల్గొనున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పీఈటీ వెంకటనర్సయ్యను టీచర్లు, గ్రామస్తులు అభినందించారు.

వైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న దొమ్మాట గ్రామస్తులు

రాయపోల్, ఫిబ్రవరి 6: దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో మంగళవారం సురభి మల్టీ స్పెషాలిటీ దవాఖాన, మెడికల్ కాళాశాల మిట్టపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మాజీ సర్పంచ్ పూజిత, దవాఖాన పీఆర్ఓ పరశురాములు, మాజీ ఉప సర్పంచ్ సింహాచలం మాట్లాడుతూ శిబిరంలో 450 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని సురభి దవాఖానకు రెఫర్ చేశారు.

కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 6: జనగామ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండల శాఖల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి మంగళవారం ప్రకటనలో కోరారు. జనగామలోని సిద్దిపేట రోడ్డులోని ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

డ్రైవర్లకు సన్మానం

గజ్వేల్, ఫిబ్రవరి 6: భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్టీసీ డిపోలో ప్రమాదరహిత డ్రైవర్లను ఎంవీఐ కవిత, డిప్యూటీ ఆర్ఎం దైవాధీనం సన్మానించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. విధులు ముగిసిన వెంటనే డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవాలని, ఏకాగ్రతతో నడిపితే ప్రయాణం సురక్షితమన్నారు. కార్యక్రమంలో డీఎం సురేఖ, ఎస్‌టీఐ కనకలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల కొట్టివేతపై హర్షం

గజ్వేల్, ఫిబ్రవరి 6: మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో పోరాటాలు చేసిన వారిపై నమోదైన కేసుల కొట్టివేతపై సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. సర్వం కొల్పోయిన 14 గ్రామాల ప్రజలకు మద్దతుగా నిలబడి పోరాడిన వారిపై నమోదైన కేసులను జిల్లా కోర్టులో కొట్టివేయడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తేనే మేలు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట, ఫిబ్రవరి 6: మనిషి నిత్యజీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే అంతా సంతోషంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు అన్నారు. సిద్దిపేట పట్టణ స్వచ్ఛ బడిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ క్రాప్స్ వారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగించడంతో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చారన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను నేర్చుకోవాలని సూచించారు. జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కార్యక్రమ ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి రాజశేఖర్ చెప్పారు. విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గోపాలపురం దీప్తి నాగరాజు, ఉపాధ్యాయులు, ఎన్‌జీసీ జిల్లా కో-ఆర్డినేటర్ భాస్కర్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 6: మద్దూరు మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం అన్నారు. మంగళవారం మద్దూ రు మండలంలోని మర్మాముల గ్రామంలో ఏపీజీవీబీ అందిస్తున్న సేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీజీవీబీ మినీ బ్యాంకులో పాస్‌బుక్ ప్రిం టింగ్ సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్, డిస్ట్రిక్ట్ ఐరిక్స్ ఇన్‌చార్జి శంకర్, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జిలానీ, మాజీ సర్పంచ్ ప్రవంతీపరశురాములుగౌడ్, బీ